

నాడు-నేడు నొక్కుడు



గుంటూరు ఎన్జీవోకాలనీ ఎస్‌కేబీవీఎం స్కూల్లో నిర్మాణ దశలోనే గదులు

- తల్లిదండ్రుల కమిటీ పేరుతో వైసీపీ నేతలే పనులు
- అరకొర సాగిన పనులు.. యథేచ్ఛగా బిల్లులు చెల్లింపు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.600 కోట్లకుపైగా వ్యయం
- ఐదేళ్లు గడుస్తున్నా పాఠశాలల్లో కొలిక్కిరాని పనులు
- మొదటి దశలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు మూలకు
- పనులపై విచారణకు ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్

గుంటూరు(విద్య), జూన్ 8: విద్యావ్యవస్థలో సంస్కరణలు పేదలకు కూడా కార్పొరేట్ తరహా విద్య అంటూ వైసీపీ ప్రభుత్వం ఊదరగొట్టింది. నాడు నేడు పేరుతో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల రూపురేకలు మారుస్తామని, విద్యార్థులకు అత్యాధునిక వసతులు, సమగ్ర సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించింది. నాడు- నేడు పేరుతో పెద్దఎత్తున పనులు చేపట్టింది. ఆయా పనులను పాఠశాలల వారీగా గుర్తించి తల్లిదండ్రుల కమిటీలతో చేయించాలే వైసీపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే తల్లిదండ్రుల కమిటీల ముసుగులో వైసీపీ నాయకులు చాలా దగ్గర్ల ఆయా పనులను దక్కించుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాడు నేడు తొలి దశలో 1149 పాఠశాలలను ఎంపిక చేసి దాదాపు రూ.325 కోట్లకుపైగా ఖర్చు చేసినట్లు సమాచారం. రెండో దశలో 1344 పాఠశాలలను ఎంపిక చేసి మరో 340 కోట్లు వెచ్చించి ఆధునికీకరణ పనులు చేపట్టారు. అయితే రంగులేసి.. తూతూ మంత్రపు పనులతో మమ అనిపించి రూ.లక్షల్లో జేబుల్లో వేసుకున్నారన్న విమర్శలు వచ్చాయి. అయితే ప్రభుత్వం వారిదే కావడం.. ఇష్టారీతిన పనులు చేసినా అటు ఉపాధ్యాయులు, ఇటు అధికారులు ప్రశ్నించలేకపోయారు. నాణ్యతా లోపంతో ఆయా పనులు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చినా ఇంతకాలం ఎవరూ నోరుమెదపలేదు. ఇక ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా సాగిన పనులు ఐదేళ్లు కావస్తున్నా కొలిక్కిరాలేదు. శిథిలమైన పాఠశాలలను అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుతున్నామనే ముసుగుతో తల్లిదండ్రుల కమిటీల మాటును చేసిన పనులతో వైసీపీ నాయకులు పెద్దఎత్తున దోచుకున్నారనే ఆరోపణలు మొదటి నుంచి ఉన్నాయి. తాగునీరు, టాయిలెట్, ఫర్నీచర్, కాంపౌండ్ వాల్, రంగులు, మరమ్మతులు, ఫ్యాన్లు, లైట్లు, వంటగది, ఇంగ్లీష మీడియం ల్యాబ్‌ల ఏర్పాటు పేరుతో పెద్ద మొత్తంలో కమీషన్లు దండుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గుంటూరు సహా పల్నాడు, బాపట్ల జిల్లా కేంద్రాల నుంచి మారుమూల గ్రామాల్లోని పాఠశాలల వరకు సక్రమంగా పనులు చేయలేదు. కార్పొరేట్ కట్టడాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యా వికాసానికి బాటలు వేస్తున్నామని నమ్మించిన వారు పనులను మాత్రం పూర్తిచేయలేదు.



నల్లపాడులోని జడ్పీ స్కూల్‌లో వాటర్ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన కూలర్

నిర్మాణ దశలోనే పనులు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాడు నేడు పనులు 2021లో ప్రారంభించారు. దాదాపు ఐదేళ్లు పూర్తి కావస్తున్నా పనులు ఇంకా పూర్తికాలేదు. గుంటూరులోనే అనేక పాఠశాలల్లో నిర్మాణ పనులు వెక్కిరిస్తున్నాయి. ప్రతి దగ్గర వైసీపీ వారే ఆయా పనులు చేపట్టారు. అనేక చోట్ల పనుల్లో నాణ్యత లోపం కనిస్తున్నా బిల్లులు చెల్లింపు మాత్రం యథేచ్ఛగా సాగింది. మొదటి విడతలో పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటు ఇప్పుడు దాదాపు మూత పడ్డాయి. కాంట్రాక్టు ఏజెన్సీ ఐదేళ్లపాటు మరమ్మతులు చేయాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖాలాలు లేవు. రెండో దశలో కూడా సంవత్సరం క్రితం అనేక పాఠశాలలకు వాటర్ ప్లాంట్లు వచ్చాయి. వీటిని ఇంత వరకు వినియోగం లోకి తీసుకురాలేదు. పనుల పర్యవేక్షణను విద్యాశాఖ అధికారులు అసలు పట్టించుకోలేదు. పనుల పురోగతిని యాప్స్‌లో నమోదు చేయమని ఉపాధ్యాయులకు ఆదేశాలు ఇవ్వడం తప్ప క్షేత్రస్థాయిలో నాణ్యత, పనుల వేగం గురించి ప్రశ్నించిన దాఖలాలు లేవు. దీంతో నాడు నేడు పనులు ఇష్టారాజ్యంగా సాగాయి. కొంతమంది అధికారులు ఇందుకు ఇతోధికంగా సహకారం అందించి బిల్లుల మంజూరులో భారీ స్థాయిలో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దండుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పల్నాడు జిల్లాలో నాడు నేడు పనులు చేసే కాంట్రాక్టర్లను బెదిరించి నరసరావుపేటలో విద్యాశాఖ కార్యాలయం నిర్మాణం కోసం అప్పటి ఇన్‌చార్జి డీఈవో మేకతోటి వెంకటప్పయ్య నిధులు వసూలు చేసిన విషయం బహిర్గతమైన విషయం తెలిసిందే. ఇలా నాడు నేడు పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని అటు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

చెత్తపన్నుకు.. చెక్

- పట్టణ వాసులకు శుభవార్త
- వసూలు నిలిపివేయాలని ఆదేశాలు
- వైసీపీ హయాంలో రూ.9.48 కోట్లు వసూలు
- ప్రజలపై ఆర్థిక భారాన్ని తొలగించిన కూటమి ప్రభుత్వం

సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటూ పాలన సాగించిన వైసీపీ పాలకులు ప్రజలను అందినకాడికి పిండేశారు. పన్నులు, చార్జీలు, ధరలతో విపరీతంగా దోచేశారు. పన్నుల్లో ప్రధానంగా చెత్త పన్ను ఒకటి. ఎక్కడా లేని విధంగా.. ఎప్పుడూ చూడని విధంగా.. ఏ ప్రభుత్వం చేయనట్లుగా.. చెత్త పన్ను వసూలు చేసి ముఖ్యమంత్రిగా జగన్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. చెత్త ప్రభుత్వం.. చెత్త ముఖ్యమంత్రి అన్న విమర్శలు కూడా వచ్చాయి. చెత్తపన్నుపై ప్రజలతో పాటు ప్రతిపక్షాలు ఆందోళనలు చేశాయి. అయినా వెనక్కి తగ్గని జగన్ ప్రభుత్వం మున్సిపాల్టీ ప్రాంతాల్లోని ఇళ్ల నుంచి చెత్త పన్నును ప్రత్యేకంగా వసూలు చేసింది. రోజుకు రూ.2 నుంచి 4వరకు ప్రతీ ఇంటి నుంచి చెత్త సేకరణ పేరుతో వసూలు చేసింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని పుర ప్రజల ముక్కు పిండి మరీ రూ.9.48 కోట్లు వసూలు చేశారు. చెత్త పన్ను వసూలు బాధ్యతలను సచివాలయాలకు, వారు వలంటీర్లకు లక్ష్యాలు విధించి మరీ అప్పగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రానున్న నేపథ్యంలో తాజాగా చెత్త పన్ను వసూళ్లను ఆపేశారు. దీంతో పట్టణాల్లో ప్రజలు చెత్త పన్ను నుంచి తప్పించుకున్నారు.

(నరసరావుపేట, గుంటూరు ఆంధ్రజ్యోతి)

వైసీపీ ప్రభుత్వ పన్నుల బాదుడు నుంచి కుటమి ప్రభుత్వం ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు సిద్ధమైంది. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా చెత్త పన్నుకు చెక్ చెప్తూ పుర ప్రజలకు శుభవార్తను అందించింది. తాము అధికారంలోకి వస్తే చెత్త పన్ను ఎత్తివేస్తానని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబు ఇచ్చిన హామీ అమలుకు సిద్ధమయ్యారు. కూటమి విజయం సాధించగానే చెత్త పన్ను వసూలు నిలిపివేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రభుత్వం ఏర్పడ్డాక చెత్త పన్ను రద్దు చేస్తే జీవో విడుదల చేయనుంది. వైసీపీ ప్రభుత్వం పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని మున్సిపల్ ప్రజల నుంచి చెత్త పన్ను రూ.9.48 కోట్లు వరకు వసూలు చేసింది. ఆస్తి పనుల కంటే ఎక్కువగా ప్రజల ముక్కు పిండి మరీ చెత్త పన్ను వసూలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కింది. క్లాప్ పేరుతో నూతన పారిశుధ్య విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు వైసీపీ ప్రభుత్వం గొప్పగా ప్రకటించుకుంది. దీనిని అమలులో చతికిల పడింది. క్లాప్ అట్టర్ ప్లాప్ అయింది. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయాల్సిన వైసీపీ ప్రభుత్వం ఈ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పుకుంది. వలంటీర్లకు లక్ష్యాలు విధించి మరీ చెత్త పన్ను వసూలు చేయించారు. దీంతో వలంటీర్లు లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందించే సమయంలో చెత్త పన్ను మినహాయించుకున్న సంఘటనలున్నాయి.

ఒక్కో ఇంటి నుంచి రూ.720 వసూలు

సేవా రుసుము పేరుతో చెత్తకు పన్ను విధించడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా మున్సిపల్ అధికారులు బెదిరించి మరీ చెత్త పన్ను వసూలు చేశారు. పరిశుభ్రత లేకుండా చెత్త పన్ను ఏమిటని ప్రజలు ప్రశ్నించినా లెక్క చేయలేదు. పారిశుధ్య పనులకు అయ్యే ఖర్చును ప్రజలపైనే భారం వేశారు. పేద.. ధనిక అన్న తేడా లేకుండా ప్రతి ఇంటి నుంచి నెలకు రూ.60 నుంచి రూ. 120 వరకు వసూలు చేసింది. ఆ ప్రకారం ఏడాదికి రూ.720 వసూలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో పేదల గృహాలకు ఇంటి పన్ను కంటే చెత్త పన్ను అధికంగా వసూలు చేశారంటే ఆశ్చర్యం కాదు. స్థానిక సంస్థల నింబంధనల ప్రకారం ఆస్తి పన్నులో పారిశుధ్య పన్ను కూడా కలిసి ఉంటుంది. అయినా ప్రత్యేకంగా చెత్త పన్ను వసూలు చేసి వైసీపీ ప్రభుత్వం తన ప్రత్యేకతను చాటుకుంది.

సేవా రుసుము పేరుతో బాదుడు

గుంటూరు కార్పొరేషన్‌లో 2,17,544 ఇళ్లు ఉండగా వీటిలో 14,720 వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్టుగా గుర్తించి సేవా రుసుము పేరుతో చెత్త పన్ను బాదేశారు. ఇంటికి రూ.60, హోటళ్లకు రూ.1000, బార్ అండ్ రెస్టారెంట్లకు రూ.2000, 40 పడకల ఆస్పత్రులకు రూ.7500, కల్యాణ మండపాలకు రూ.2500 నుంచి రూ.7500, విద్యా సంస్థలకు రూ.300 నుంచి 2000 వరకు చెత్త పన్నును అమలు చేశారు.

చెత్త పన్ను వసూలు మున్సిపాల్టీల వారీగా..

మునిసిపాల్టీ	వసూలు చేసిన పన్ను
నరసరావుపేట	96,54,888
చిలకలూరిపేట	1,16,98,990
మంగళగిరి, తాడేపల్లి	1,86,17,910
తెనాలి	3,61,31,720
బాపట్ల	59,16,790
చీరాల	1,05,18,470

వెబ్‌సైట్‌లో అలానే ఉంచిన సీడీఎంఏ



దేశంలో ఎక్కడా లేని విధంగా వైసీపీ ప్రభుత్వం విధించిన చెత్త పన్నును కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇంకా మున్సిపల్ పరిపాలన శాఖ అధికారుల తీరులో మార్పు లేదు. సీడీఎంఏ(కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) శాఖ నేటికీ చెత్తపన్ను బకాయిలను అలానే వెబ్‌సైట్‌లో ఉంచింది. వైసీపీ ప్రభుత్వం పతనమైపోయినా ఇంకా సీఎల్‌ఏపీ పేరుతో ఆరు నెలల చెత్త పన్ను బకాయిని చూపెడుతున్నది. సీడీఎంఏ వెబ్‌సైట్‌లో నేటికీ సీఎల్‌ఏపీ ఆప్షన్‌కు వెళ్లి యూజర్ ఫీజు బకాయి చూస్తే ప్రతీ కుటుంబంపై రూ.720 బకాయి చూపిస్తున్నది. 2021 అక్టోబరు మొదలు 2022 మార్చి వరకు బకాయి ఉన్నట్లు చూపుతున్నది.

అక్రమ మైనింగ్‌పై విస్తృత తనిఖీలు

- ఇప్పటికే రూ.40 కోట్లకు పైగా అపరాధ రుసుము విధింపు



6లో..

సోషల్ మీడియాలోఎంఈవో ఫేక్‌పోస్టులు

మండిపడుతున్న ఉపాధ్యాయ సంఘాలు

6లో..

అమరావతిలో.. పనుల సందడి



హైకోర్టు నుంచి హెచ్‌వోడీ క్వార్టర్స్ వరకు...



సీడ్ యాక్సెస్ రోడ్డులో..

ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన అమరావతిలో పనుల హడావుడి మొదలైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో ఆగిపోయిన పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ అధికారులు రంగంలోకి దిగారు. రెండు రోజులుగా జరుగుతున్న పనులతో రాజధాని గ్రామాల్లో కూలీలు, యంత్రాల సందడి నెలకొంది. చిట్టడివిలా మారిన రాజధాని ప్రాంతంలో ముళ్ల కంపలను 76 ఎక్స్‌కవేటర్లతో తొలగిస్తున్నారు. ఉద్దండ్రాయుని పాలెంలో అమరావతికి మోదీ శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని శుభ్రం చేస్తున్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగిస్తున్నారు. రోడ్ల మధ్యలో ఏర్పడిన గుంతల పూడ్చివేతకు చర్యలు తీసుకుంటున్నారు. ఐఏఎస్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు, హైకోర్టు జడ్జీల బంగ్లాల వద్ద పనులు చేపట్టారు. శనివారం సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్ ఆయా పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు.

- తుళ్లూరు





పెదపరిమి నుంచి తుళ్ళూరు వెళ్లే రోడ్డులో పిచ్చి చెట్లను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్‌లు

కేంద్ర మంత్రివర్గంలో.. చోటుదక్కేనా?

- ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి పెమ్మసాని పేరు
- సీనియర్ హోదాలో శ్రీకృష్ణదేవరాయలు ప్రయత్నాలు



గుంటూరు, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అనూహ్య విజయం సాధించిన ఎన్‌డీఏ కూటమి ఎంపీలలో కొందరికి కేంద్ర మంత్రివర్గంలో అడుగుపెట్టే అవకాశం వచ్చింది. కూటమిలో టీడీపీతో పాటు జనసేన, బీజేపీ కూడా ఉండటంతో ఆ పార్టీ వారికి కూడా ఒకరిద్దరి కి అవకాశాలు దక్కనున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి కూటమి తరపున ముగ్గురు ఎంపీలు ఎన్నికయ్యా రు. వారిలో గుంటూరు నుంచి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ గెలుపొందారు. ఎంపీగా తొలిసారే పార్లమెంటులోకి అడుగుపెడుతున్న ప్పటికీ మంచి మెజార్టీతో విజయం సాధించి గుంటూరు లోక్‌సభ స్థానంలో రికార్డు సృష్టించారు. పెమ్మసాని తన ప్రత్యర్థి కంటే 3 లక్షల 44వేల ఆధిక్యతతో విజయ ఢంకా మోగించారు. రాజకీయాలకు కొత్తైనప్పటికీ ఎంతో అనుభవి జ్ఞుడిగా అడుగులు వేసి లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూటమి అభ్య ర్థులు విజయం సాధించ డంలో తన వంతు పాత్ర పోషించారు. ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజక వర్గంలో రెండు దశాబ్ధాల తర్వాత టీడీపీ జెండా ఎగురవేయటంలో పెమ్మసాని కీలకంగా వ్యవహరించారు. పైగా పార్టీ సుప్రీం చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ ఈ ఎన్నికల్లో పార్టీకి ఆర్థికంగా అండగా నిలిచి మంత్రి రేసులో ముందంజలో ఉన్నారు. పైగా రాజధాని ప్రాంత ఎంపీ కావడంతో పెమ్మసానికి కేంద్ర మంత్రి పదవి దక్కితే అమరావతి అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందనే భావన కూడా పార్టీ వర్గాల్లో ఉంది. నరసరావుపేట నుంచి రెండో సారి గెలుపొందిన లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా కేబినెట్ మంత్రి పదవి కోసం ప్రయత్నం చేస్తున్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న లావు తనకున్న అనుభవం దృష్ట్యా చంద్రబాబు తన పేరు కూడా పరిశీలిస్తారని ఆశిస్తున్నారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం మోర్జంపాడుకు చెందిన వల్లభనేని బాలశౌరి జనసేన తరపున మచిలీపట్నం నుంచి పోటీ చేసి ఎంపీగా విజయం సాధించారు. రెండో సారి పార్లమెంటులోకి అడుగుపెడుతున్న ఆయన కూడా మంత్రివర్గంలో చోటు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

సోషల్ మీడియాలో
ఎంఈఓ ఫేక్‌పోస్టులు

● ఉపాధ్యాయ సంఘాల మండిపాటు

పొన్నూరుటౌన్, జూన్8: ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెడుతున్న విద్యాశాఖ అధికారి తీరు పట్ల ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పొన్నూరులో ఎంఈవోగా పని చేస్తున్న శోభచంద్.. వైఎస్ జగన్ ఫాలోయర్స్ పేరిట ఏర్పాటైన వాట్సప్ గ్రూప్‌లో పెట్టిన పోస్టులు తీవ్ర వివాదస్పదం అవుతున్నాయి. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలు ట్యాంపరింగ్ చేశామని చంద్రబాబు ఒప్పుకుంటున్నాడు అన్న ట్యాగ్‌తో ఉన్న వీడియోను శోభచంద్ తన ఫోన్ నుంచి పోస్టు చేయటం ఉపాధ్యాయ వర్గాల్లో కలకలంగా మారింది. యూట్యూబ్‌లో వచ్చిన ఒక వీడియోను శోభచంద్ పోస్టు చేస్తూ ఈవీఎంలు అబ్రకదబ్ర అని కామెంట్ కూడా జోడించాడు. శోభచంద్ వైసీపీతో అంటకాగి గత ఐదేళ్లుగా ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపిస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఉపాధ్యాయులను ప్రలోభాలకు గురిచేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మారిన తన పంథా మార్చుకోలేదన్నారు. ఎంఈవో తీరు పట్ల విద్యాశాఖ అధికారులు కూడా గురుగా ఉన్నట్లు సమాచారం. ఇటీవల సర్వీస్ రూల్స్ ఉల్లంఘించి ఉన్నతాధికారులకు తెలియకుండా విదేశీ పర్యటనలు సైతం చేయటం పట్ల ఎంఈవోకు షోకాజ్ నోటీసులు జారీ చేశారని ఉపాధ్యాయులు గుసగుసలాడుకుంటున్నారు.



విద్యాశాఖ అధికారి సోషల్ మీడియాలో పోస్టు చేసిన వీడియో స్క్రీన్ షాట్


పాదయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



కూటమి విజయంతో కోటప్పకొండకు పాదయాత్ర

నరసరావుపేట టౌన్, జూన్ 8: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం సాధించడంతో పట్టణంలో ఎన్‌జీవో కాలనీ నుంచి కొటప్పకొండ వరకు తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళలు శనివారం పాదయాత్ర చేశారు. ఎన్‌జీవో కాలనీలోని అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మహిళ పాదయాత్రను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేగా అరవిందబాబు విజయం సాధించినందుకు ఈ పాదయాత్ర చేస్తున్నామని మహిళలు అన్నారు. పాదయాత్రగా కోటప్పకొండకు వెళ్ళి త్రికోటేశ్వరుని దర్శించుకొని మహిళలు మొక్కు తీర్చుకున్నారు.

అక్రమ మైనింగ్‌పై విస్తృత తనిఖీలు

ఇప్పటికే రూ.40 కోట్లకు పైగా అపరాధ రుసుము విధింపు

దాచేపల్లి, జూన్8: గత వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలు తవ్వకాలపై మైనింగ్‌శాఖ అధికారులు నిశితంగా దృష్టి సారించారు. వైసీపీ నాయకులు అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మైనింగ్ క్వారీలు చేపట్టారు. మరి కొందరు నామమాత్రపు లీజులు తీసుకొని పదుల సంఖ్య ఎకరాల్లో మైనింగ్ క్వారీయింగ్ నిర్వహించారు. దీనిపై గత ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల మేరకు అధికారులు మౌనం వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులు మారి నూతన ప్రభుత్వం ఏర్పడటంతో అధికారులు గతంలో జరిగిన అక్రమాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సున్నపురాయి గనులకు పేరుగాంచిన దాచేపల్లి, పిడుగురాళ్ల తదితర గ్రామాలలో నిర్వహించిన క్వారీలపై దృష్టి సారించారు. పిడుగురాళ్ల మండలంలో లారీల్లో తరలిస్తున్న సున్నపురాయి లోడుతో వున్న మూడు లారీలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల మండలాల్లో 40 మైనింగ్ క్వారీలున్నాయి. వీటిపై ఇప్పటివరకు 40 నుంచి 50 కోట్ల రూపాయల వరకు అపరాధ రుసుం విధించారు. ప్రధానంగా కోనంకి, కొండమోడు, కేశానుపల్లి, నారాయణపురం, నడికూడి, గామా లపాడు, తంగెడ, దాచేపల్లి, ధైద తదితర గ్రామాలలో నిర్వహిస్తున్న క్వారీల్లో అవినీతి విలయతాండవం చేసిందని అధికారుల దృష్టికి వచ్చింది. దాచేపల్లి మైనింగ్ ఏడీ అశోక్‌బాబు ఆధ్వర్యంలో గురు, శుక్ర, శనివారాల్లో ఆయా క్వారీలలో సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.


మైనింగ్ లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లు పట్టుకున్న అధికారులు

ఎన్నికల కోడ్ ఉన్నా ఆగని తవ్వకాలు

సార్వత్రిక ఎన్నికలతో ఎన్నికల కోడ్ వున్నా ఎన్నికల ఫలితాలు వెల్లడించి ప్రభుత్వం మారినా మైనింగ్ తవ్వకాలు మాత్రం యథేచ్ఛగా జరగటం విశేషం. అధికారులు దాడులు చేపట్టడంతో పిడుగురాళ్లలో మూడు లారీలతో పాటు దాచేపల్లిలో మూడు ట్రాక్టర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మైనింగ్ అక్రమదారులకు క్వారీల నుంచి వస్తున్న ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారుల ఆదేశాలను కూడా భేఖాతరు చేసి మైనింగ్ నిర్వహించడం విడ్డూరం. అధికారం మాదేనన్న ధీమాతో వైసీపీ నేతలు చేసిన అక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తు న్నారు. మరికొన్ని రోజుల్లో అక్రమ క్వారీయింగ్ జరిగిన ప్రాంతాలను గుర్తించి కోట్ల రూపాయల అపరాధ రుసుం విధించే అవకాశం వుంది. జిల్లా స్థాయి అధికారులు కూడా పల్నాడులో జరుగుతున్న మైనింగ్ అక్రమాలపై జిల్లా అధికారులు కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు జారీచేస్తున్నారు.

పరారీలో అక్రమ మైనింగ్ వ్యాపారులు

మైనింగ్ అధికారులు క్వారీలపై దాడులు చేసి ఇప్పటివరకు జరిగిన క్వారీయింగ్‌పై వివరాలు సేకరిస్తుండటంతో అనుమతులు లేకుండా క్వారీయింగ్ చేసి అక్రమార్జన చేసిన వైసీపీ నేతలు అందుబాటులో లేకుండా పోయారు. కనుచూపు మేరలో కూడా నేతలు కనపడకపోవడం జరిగింది. ఏళ్లతరబడి మైనింగ్ చేపట్ట డంతో ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని చెప్పవచ్చు.

వాగులో పడి ఇద్దరు చిన్నారుల మృతి

పెదకూరపాడు, జూన్8: గేదెల వద్దకు వెళ్ళి ఇరువురు చిన్నారులు మృత్యువాత పడిన ఘటన మండలంలోని లింగంగుంట్లలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం ఎస్సీ కాలనీకి చెందిన కుక్కమళ్ళ ఏసుదాసు, కోటమ్మ దంపతుల రెండో కుమారుడు ప్రసంగి(15) 10వ తరగతి చదివాడు. సారెకుక్క నీలాంబరం, నాగమణి దంపతుల కుమారుడు ఈశ్వర్(14) 9వ తరగతి చదివాడు. వీరిరువురు శనివారం లింగంగుంట్ల రైల్వే స్టేషన్ సమీపంలో 11 గంటల సమయంలో గేదెలు మేపేందుకు వెళ్ళారు. సాయంత్రం అవుతున్న ఇంటికి రాక పోవటంతో ఎన్నిసార్లు ఫోన్‌లు చేసినా వారి పిల్లలు ఫోన్‌లు స్పందించక పోవటంతో తల్లిదండ్రులు వెతికారు. సమీపంలోని జగడాల వాగు గట్టుపై బట్టలు ఉండటాన్ని గమనించి వాగులోకి దిగి వెతికారు. వాగులో దిగి చూడగా విగత జీవులుగా ఉన్నారు. వారిలో కొద్దిగా కదలిక వచ్చినట్టు భావించి పెదకూరపాడులోని వైద్యశాలకు తీసుకు రాగా ఈశ్వర్ మృతి చెందాడని డాక్టర్ ధ్రువీకరించారు. ప్రసంగిని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. స్థానిక ఎస్సీ కాలనీలో ఇరువురి కుటుంబాల్లో ఇరువురు మృతి చెందటంతో విషాదం నెలకొంది. వారి కుమారులు మృతి చెందటంతో తల్లిదండ్రుల రోదనలు స్థానికులను కంట తడి పెట్టించింది.


ప్రసంగి (పాత చిత్రం)


ఈశ్వర్

రామోజీరావు జీవితం ఆదర్శనీయం

ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జూన్ 8: పత్రిక, టీవీ, సినిమా రంగాల్లో తనదైన ముద్ర వేసి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింప చేసిన వ్యక్తి రామోజీరావు అని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. శనివారం గుంటూరు క్యాంప్ ఆఫీసులో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి క్రమశిక్షణతో అంచలంచలుగా ఎదిగిన రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. ఆయన మృతి తెలుగు వారికి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.


రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆనంద్‌బాబు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

గుంటూరు, జూన్ 8: రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారునాయక్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత, నారా లోకేష్‌ని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధారూ నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభంజనానికి ప్రజలు ఏకపక్షంగా మద్దతు ఇవ్వడమే కారణమన్నారు. అదేవిధంగా గిరిజనులు సైతం కూటమికే జై కొట్టారన్నారు. గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్‌ని తిరిగి అభివృద్ధి బాటలో నడిపించాలంటే చంద్రబాబు నాయుడు వల్లే అవుతుందని ప్రజలు బలంగా నమ్మారని అన్నారు.


లోకేష్‌కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ధారూ నాయక్

కౌలురైతు ఆత్మహత్య


మాచవరం, జూన్8: అప్పులబాధ తట్టు కోలేక కౌలురైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పిన్నెల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ అమీనుద్దీన్ తెలిపిన వివరాలిలా వున్నాయి. గ్రామానికి చెందిన చవడ బోయిన బొర్రయ్య (58) తనకున్న 80 సెంట్లు పొలంతో పాటు మరో 4 ఎక రాలు పొలం కౌలుకు తీసుకొని రెండేళ్లుగా మిర్చి పంట సాగు చేస్తున్నాడు. అయితే పంటలు సక్రమంగా పండక, పండినా గిట్టుబాటు ధర లభించక సుమారు రూ.12 లక్షల వరకు అప్పులపాలయ్యాడు. అప్పులు ఎక్కువ కావడంతో మనస్తా పానికి గురై శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కుమారుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు ఎస్ఐ అమీనుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

బాంబు దాడుల కేసులో 17 మంది అరెస్టు.. రిమాండ్

నకరికల్లు, జూన్ 8: ఎన్నికల పోలింగ్ రోజున నకరికల్లు మండలం రూపెనగుంట్ల గ్రామంలో యాసిడ్ బాంబులతో దాడి చేసిన కేసులో 17 మంది నిందితులను అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ కే.నాగేంద్రరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిందితులకు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

కృష్ణా పుష్కర ఘాట్‌లో రామోజీ సైకత శిల్పం

తాడేపల్లి టౌన్, జూన్ 8: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుకు నివాళులర్పిస్తూ సైకత శిల్పాన్ని గుంటూరు జిల్లా సీతానగరంలోని పుష్కర ఘాట్‌లో ప్రముఖ సైకత శిల్పి వరప్రసాద్ ఏర్పాటు చేశారు. దాదాపు మూడు గంటలు శ్రమించి ఇసుకతో ఈ శిల్పాన్ని నిర్మించారు. అసామాన్యుడికి అశ్రునివాళి అంటూ ఏర్పాటు చేసిన ఈ శిల్పాన్ని పలువురు ఆసక్తిగా తిలకించారు.



మల్లన్న సేవలో జస్టిస్ జ్యోతిర్మయి

పెదకాకాని, జూన్ 8: గుంటూరు జిల్లా పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానాన్ని హైకోర్టు జడ్జి జస్టిస్ పీవీ జ్యోతిర్మయి దంపతులు శనివారం దర్శించారు. ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించి స్వామి వారికి అభిషేకం, భ్రమరాంబ అమ్మవారికి కుంకుమ పూజ జరిపించారు. అనంతరం జస్టిస్ జ్యోతిర్మయి దంపతులకు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈవో శ్రీరామ వరప్రసాద్ జస్టిస్ దంపతులకు మల్లేశ్వరస్వామి జ్ఞాపికను అందజేశారు.


జస్టిస్ జ్యోతిర్మయి దంపతులకు మల్లేశ్వరస్వామి జ్ఞాపిక అందజేస్తున్న ఈవో ప్రసాదరావు

పశ్చిమ గోదావరిపై కృష్ణా ఘన విజయం

మంగళగిరి సిటీ, జూన్ 8: ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-19 మహిళల వన్డే టోర్నీలో భాగంగా మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జిల్లా జట్టు పశ్చిమ గోదావరిపై 4 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. కృష్ణా జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు సాధించింది. రిషిక కృష్ణన్ 123 బంతుల్లో 7 ఫోర్లతో 60 పరుగులు సాధించగా, కృష్ణా బౌలర్ లక్ష్మీ అపర్ణ 8 ఓవర్లలో పది పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జిల్లా జట్టు 31.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జాస్రా మెహెక్ 62 బంతుల్లో 9 ఫోర్ల సాయంతో 52 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.


మెహెక్ (52 నాటౌట్)


రిషిక (60)

ఆ ఖాకీలు నా గడప తొక్కొద్దు!

● ఎస్‌ఐలను వెనక్కి పంపిన ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జూన్8: అధికార మార్పిడి జరుగడంతో తెలుగుదేశం పార్టీ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు కొందరు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అటువంటి ఆలోచనలతో వున్న కొందరు ఎస్‌ఐలకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నో ఎంట్రీ చెప్పారు. తనను కలిసేందుకు గుంటూరు దాకా వచ్చిన కొందరు ఖాకీలను ఇంటి బయట నుంచే పంపించివేశారు. వాళ్లు నన్ను కలవాల్సిన అవసరం లేదు.. నాతో మాట్లాడాల్సిన పనిలేదు.. గేటు వద్ద నుంచే పంపివేయండి అంటూ యరపతినేని గన్‌మెన్‌లకు చెప్పడంతో వైసీపీ భక్త ఎస్‌ఐలు మొఖం నేలకేసుకొని ఇంటిబాట పట్టారు. వైసీపీ పాలనలో అడ్డగోలుగా వ్యవహరించి.. ఆ పార్టీ నేతలు చెప్పిందే వింటామంటూ గురజాల నియోజకవర్గంలో కొందరు పోలీసు అధికారులు వ్యవహరించారు. వారు పేరుకే ఖాకీలు ధరించారు గానీ వైసీపీ కార్యకర్తల్లా పనిచేశారు. టీడీపీకి చెందిన శ్రేణులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేశారు.. చాలా మందిని విచక్షణారహితంగా కొట్టి అక్రమ కేసులు బనాయిస్తూ వైసీపీ నేతలు చెప్పిందల్లా చేసి తలలు ఆడించారు. ఆ పోలీసులకు ఇప్పుడు కనువిప్పు కలిగినట్లు, మారుమనసు పొందినట్లు నటిస్తున్నారు. పోలీసులు... పోలీసుల్లా వ్యవహరించాలంటూ అనేకసార్లు యరపతినేని సూచించినప్పటికీ.. వైసీపీ నేతలకు తలలూపుతూ నేతలు చెప్పిందే వేదంలా పనిచేసిన ఎస్‌ఐలు ఇప్పుడు బిక్కమొఖం వేస్తున్నారు. వైసీపీ నేతలు కొందరు పోలీసుల చేత అన్ని తప్పులు చేయిస్తారు... ఆ తరువాత పట్టించుకోరని చెప్పినా కొందరు అధికార దర్పంతో వ్యవహరించి ఇప్పుడు తలలు పట్టుకున్నా ఉపయోగం ఏమిటంటూ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అంతేకాకుండా గురజాల నియోజకవర్గంలో నియంతలా పనిచేసిన వారికి చట్టప్రకారం నడుచుకోవాలని సూచించినా కొందరు పెడచెవిన పెట్టారని, అలాంటి సీఐలకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనదైన శైలిలో వ్యవహరించినట్లు తెలుస్తుంది.

రాష్ట్రానికి పట్టిన జగన్ పీడ విరగడైంది

నరసరావుపేట టౌన్, జూన్8: రాష్ట్రంలో కూటమి విజయం, జగన్‌మోహన్‌రెడ్డి ఓటమితో రాష్ట్రానికి పట్టిన పీడ విరగడైందని ప్రజలు భావిస్తున్నారని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం నరసరావుపేటలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ అరాచక పాలన పోయి అభివృద్ధి పాలన మొదలు అవుతుందని ప్రజలు సంతోషంగా ఎదురు చూస్తున్నారని అన్నారు. కేంద్రంలో చంద్రబాబునాయుడు కీలకంగా ఉన్నారని తెలిపారు. జాతీయ మీడియాలో కూడా చంద్రబాబు ఉన్నతిని కొనియాడుతున్నారని చెప్పారు. ఇటీవల వరకు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన తనకు పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీలలో విజయం సాధించడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. కూటమి విజయంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. చంద్రబాబునాయుడు సహకారంతో పల్నాడు వాటర్ గ్రిడ్ పూర్తిచేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, భగవంతుడు, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తానన్నారు, భారీ మెజారిటీతో పల్నాడు ప్రజలు ఇచ్చిన విజయాన్ని మరచిపోలేనన్నారు. సమావేశంలో గొట్టిపాటి జనార్ధన్‌బాబు, రాపర్ల జగ్గారావు, దాసరి ఉదయశ్రీ, కోట నాగసుధీర్ పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి బత్తుల రాజీనామా

గుంటూరు(తూర్పు), జూన్ 8: ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్టు బత్తుల దేవానంద్ తెలిపారు. గుంటూరు, అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేళ్ల పదవి కాలంలో జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రంథాలయాలకు రావాల్సిన రూ.20కోట్ల సెస్సును వసూలు చేసామని గుర్తుచేశారు. నిధులతో పాటు దాతల సహకారంతో జిల్లా గ్రంథాలయంలో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. తనకు సహకరించిన సిబ్బంది, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


రాజీనామా చేస్తున్న దేవానంద్

ఆహ్వాన నాటిక పోటీలు ప్రారంభం

పొన్నూరుటౌన్, జూన్8: పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళా ప్రాంగణంలో శనివారం 23వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు ప్రారంభమయ్యాయి. నన్నపనేని చంద్రమౌళీశ్వరి నటరాజ పూజలు చేసి పోటీలను ప్రారంభించారు. గిద్దల్లూరి శరధృతి ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం అలరించింది. తొలి నాటికగా అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి ఇంద్రప్రస్థం నాటికను ఎం.రవీంద్రరెడ్డి దర్శకత్వంలో ప్రదర్శించారు. రెండవ నాటికగా మైత్రి కళా నిలయం విజయవాడ వారి బంధం సాంఘిక నాటికను ప్రదర్శించారు. మూడో నాటికగా నిశబ్దమా నీ ఖరీదెంత అనే నాటికను పిటి మాధవ్ రచనలో చెలసాని కృష్ణ దర్శకత్వంలో ప్రదర్శించారు. తొలి రోజు నాటికల పోటీలు నాటక రంగ ప్రియులను విశేషంగా ఆకర్షించాయి. ఆహ్వాన నాటిక పోటీలను కళాపరిషత్ అధ్యక్షుడు ఎస్.ఆంజనేయులు నాయుడు గౌరవ అధ్యక్షుడు ఆకుల సాంబశివరావు పర్యవేక్షించారు. సత్యహరిశ్చంద్ర, కాటి సీను పద్యాలాపనను కె.సాంబయ్య ప్రదర్శించారు. పొన్నూరు పరిసర ప్రాంతాలకు చెందిన నాటక రంగ ప్రియులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నాటిక పోటీలను తిలకించారు.


నాటక పోటీలోని ఓ సన్నివేశం

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161, 173
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

బీసీల మద్దతుతోనే ఎన్డీయే ఘనవిజయం

● సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న బాపట్ల రవికుమార్

బాపట్ల, జూన్ 8 : బీసీల పూర్తి స్థాయి మద్దతుతోనే ఎన్డీయే కూటమి ఊహించని ఘన విజయం సాధించిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ అన్నారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం బాపట్ల, చీరాల, రేపల్లె, వేమూరు, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల అభ్యర్థులతోపాటు ఎంపీ అభ్యర్థి విజయానికి పూర్తి స్థాయిలో మద్దతునివ్వటం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుంచి తమ సంఘం పని చేయటంతో ఊహించని మెజార్టీ వచ్చిందన్నారు. నాలుగు సార్లు బాపట్లలో ఓటమిపాలైన తెలుగుదేశం ఈ పర్యాయం అధిక మెజార్టీతో గెలుపొందిందన్నారు. బీసీల మద్దతుతో అధికారం చేజిక్కించుకున్న ఎన్డీయే కూటమి బీసీ అభ్యర్థులకు ఎక్కువశాతం పదవులు ఇవ్వాలని కోరారు. రానున్న 5 సంవత్సరాలలో బీసీల సమస్యలు పరిష్కరించి రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. కార్పొరేషన్ పదవులలో సంఘ సభ్యులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది అంగలకుదురు నటరాజన్ తదితరులు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మను శుభాకాంక్షలు తెలియజేస్తూ సత్కరించారు.

ఎన్డీయే ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట : కొక్కిలిగడ్డ

బాపట్ల, జూన్ 8 : ఎన్డీయే డబల్ ఇంజన్ సర్కార్‌లో బీసీలకు పెద్దపీట వేసి సముచిత స్థానం కల్పించటం జరుగుతుందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు అన్నారు. ఆయన కార్యాలయంలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో బీసీలను విభజించి 56 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసి ఎటువంటి విధివిధానాలు ఏర్పాటు చేయలేదన్నారు. కార్పొరేషన్లకు బడ్జెట్ కేటాయింపు కూడా చేయకుండా అలంకారప్రాయంగా చేశారన్నారు. రాజకీయ నిరుద్యోగులుగా ఉన్న నాయకులకు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టి అభివృద్ధిని మరిచారని విమర్శించారు. ఎటువంటి నిధులు కేటాయింపులు చేయకపోవటంతో వారు ఉత్సవ విగ్రహాల రూపంలో మిగిలిపోయారని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తుందన్నారు.



రామోజీరావు పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ తదితరులు

రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరనిలోటు

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జూన్ 8 : తెలుగుజర్నలిజంలో అనేక నూతన ఒరవడులను ప్రవేశపెట్టి వార్తలను ప్రజలకు చేరువ చేయటానికి కొత్తమార్గాలను అన్వేషించి దిక్సూచిగా నిలిచిన ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరనిలోటు అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. రామోజీరావు సంతాప కార్యక్రమాన్ని బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. పార్టీశ్రేణులతో కలిసి ఆయన పటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, చెన్నుపాటి కిషోర్, ఇనగంటి గాంధీ, ఏడుకొండలు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిలు తాతా జయప్రకాష్ నారాయణ, మానం విజేత, ఫోరంఫర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ.సాయిబాబు బాపట్ల సాహితీభారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

నిరంతర శ్రామికుడు రామోజీరావు : ముమ్మనేని

రేపల్లె, జూన్ 8 : నిజాన్ని నిర్భయంగా చెబుతూ ప్రజల పక్షాన నిలిచిన అక్షర యోధుడు, నిరంతర శ్రామికుడు రామోజీరావు మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి పట్ల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంతాని మురళీధరరావు, జీవీ నాగేశ్వరరావు, మేకా పూర్ణచంద్రరావు, యలవర్తి లక్ష్మీ, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్‌రావు, శ్యామ్‌బాబు, చెన్ను నాగమల్లేశ్వరరావు, ఆలూరి డానియేలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై సస్పెన్షన్లను ఎత్తివేయాలి

● ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసఫ్ సుధీర్‌బాబు

బాపట్ల, జూన్ 8: అనారోగ్య రీత్యా ఎన్నికల విధులకు హాజరు కాని ఉపాధ్యాయుల సస్పెన్షన్‌లను మానవతా దృక్పధంతో ఎత్తివేయాలని ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసఫ్ సుధీర్‌బాబు కోరారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం బాపట్ల జిల్లా శాఖ ప్రథమ కార్యవర్గ సమావేశం శనివారం జిల్లా కార్యాలయంలో జరిగింది. జోసఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ నాసిరకమైన జేవీకె కిట్‌లను విద్యార్థులకు సరఫరా చేసి అనేక అవకతవకలకు పాల్పడిన, అక్రమ బదిలీలు దగ్గర ఉండి చేయించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పై విచారణ కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రవీణ్ ప్రకాష్ గత ప్రభుత్వ హయాంలో అన్యాయంగా ఉపాధ్యాయులను సస్పెన్షన్లు, మెమోలు, పెండింగ్ ఛార్జీమెమోలను వెంటనే రద్దు చేయాలని నూతన విద్యావిధానం పునఃపరిశీలన చేయాలని కోరారు. జీవో 117 రద్దు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వెంటనే ఐఆర్ ప్రకటించి రిటైర్డ్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పదవీవిరమణ ప్రయోజనాలు చెల్లించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేసే సంఘం తమదన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు చందు వెంకటేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, ఉదయశంకర్, నరసింహారావు, సుభాని, బత్తుల నాగరాజు, జానీ, ఆలి, శివాంజనేయులు, జి.రమేష్‌బాబు, కరీముల్లా, ప్రసాద్, ఏసురత్నం, శ్రీనివాసరావు, ఏవీనారాయణ, నర్రా సుబ్బారావు, హర్షద్దులబేగ్, పిఎస్‌వి ప్రసాద్, రాజేంద్రవేణుగోపాల్ పాల్గొన్నారు.

విభజన హామీలు అమలు చేయాలి

● ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లురెడ్డి

బాపట్ల, జూన్ 8 : దశాబ్దకాలంగా అమలుకు నోచుకోని విభజన హామీలను నూతనంగా ఏర్పడే ప్రభుత్వాలు రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లురెడ్డి కోరారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక, ఊరూరా జనవిజ్ఞానం సంయుక్త ఆధ్వర్యంలో బాపట్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల ఫలితాల అనంతరం వర్తమాన పరిణామాలు విశ్లేషణలు ప్రజాస్వామ్యవాదుల కర్తవ్యాలపై సమీక్షా నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవీ బ్రహ్మం అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో విలక్షణమైన తీర్పునిచ్చిన ఆంధ్రప్రదేశ్, భారతదేశ ఓటర్లకు జేజేలు పలికారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, అమరావతి రాజధాని నిర్మాణం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు వైవీ నరసింహారావు, జీవీ సుబ్రహ్మణ్యం, కరణం రవీంద్రబాబు, ఎన్.సిద్దయ్య, కేవీఎస్ శర్మ, ఎం.ఎల్.వి.ప్రసాద్, దివి శ్రీనివాసమూర్తి, బి.రత్నరాజు, నీలకంఠేశ్వరరావు, భాస్కరరావు, సుభాని, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పనిచేసి గెలిచాం.. హామీలన్నీ అమలు చేస్తాం

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జూన్ 8 : సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి తిరుగులేని విజయం సాధించామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల టీడీపీ కార్యాలయంలో శనివారం పార్టీశ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణస్వీకారం చేయబోవటం సంతోషదాయకమన్నారు. అదేవిధంగా ఈనెల 12వ తేదీన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు చేయబోయే ప్రమాణస్వీకార మహోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ రానున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనను కలిసేందుకు వచ్చేటప్పుడు శాలువాలు, పూలదండలు, బోకెలు తీసుకురావద్దని, మొక్కలు తీసుకొస్తే వాటిని నాటించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. పేదవిద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు అవకాశం ఉన్నవారు తీసుకురావాలని కోరారు. తన విజయానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బూత్‌ఇన్‌చార్జిలు,బూత్ మెంబర్లకు అభినందనలు తెలిపారు. పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్, పార్లమెంట్ పరిశీలకుడు బాచిన చెంచు గరటయ్య, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, తాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ, మండల పార్టీ అధ్యక్షుల సహకారం అభినందనీయమన్నారు. దూరప్రాంతాలలో ఉద్యోగరీత్యా స్థిరపడినప్పటికి పట్టుదలతో ఓటు వేయటానికి వచ్చిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి వారి అభిమానాన్ని మరింతగా పొందుతానన్నారు. దీనికి ప్రతి ఒక్కరి సహకారం కావాలన్నారు. టూరిజం అభివృద్ధి, పట్టణ ప్రక్షాళన వంటి కార్యక్రమాలకు మొదటి ప్రాధాన్యతనిస్తామన్నారు. పారిశుధ్య కార్మికులను పెంచి పారిశుధ్యం మెరుగుదలకు, ఇతర పనులకు ప్రతినెల సమీక్షించి అమలు చేస్తామన్నారు. అన్నిరంగాల నుంచి అనుభవం కలిగిన వారితో కమిటీని ఏర్పాటు చేసి వారి సూచనల మేరకు జవాబుదారితనంతో పని చేసే విధంగా చూస్తామన్నారు. బాపట్లను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌ల సహకారంతో సంపూర్ణ అవగాహనతో నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని నరేంద్రవర్మ స్పష్టం చేశారు. సమావేశంలో పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, గుంటుపల్లి తులసీకుమారి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సముద్రాలతో మానవాళికి మహోపకారం : సాయిబాబు

బాపట్ల, జూన్ 8 : సముద్రాలు మానవాళికి మహోపకారం చేస్తాయని ఫోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అన్నారు. ప్రపంచ సాగర దినోత్సవం సందర్భంగా శనివారం ఫోరం ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎంజి బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. సముద్రాలను పరిరక్షిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేయగా డాక్టర్ సాయిబాబు మాట్లాడుతూ భూ వాతావరణ సమతుల్యతను పరిరక్షించటంలో అద్భుతమైన పాత్రను సముద్రాలు పోషిస్తాయన్నారు. బొగ్గుపులుసు వాయువును శోషించుకొని ప్రాణవాయువును మనకు అందిస్తాయన్నారు. భూతాపాన్ని నియంత్రిస్తాయన్నారు. ఇవి జీవవైవిధ్యానికి పట్టుగొమ్మలు, ఎన్నోరకాల జీవులు, జంతువులకు ఆవాసాలు అన్నారు. ఇవి భూగోళానికి ఊపిరితిత్తులు, కోట్లాదిరూపాయల వనరులను మనకు అందిస్తాయన్నారు. మానవాళికి ఎంతగానో ఉపయోగపడే సముద్రాలను మనం కలుషితం చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో వాటిని నింపేస్తున్నామన్నారు. ఫలితంగా ఎన్నో జీవరాశులు అంతరిస్తున్నాయని, దీనివల్ల జీవవైవిధ్యం దెబ్బతింటుందన్నారు. సముద్రాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి.రమాదేవి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ.సాయిబాబు, ప్రధానోపాధ్యాయురాలు టి.రమాదేవి

టీడీపీ విజయానికి దోహదపడిన ముస్లింలు : రఫీ

పిట్టలవానిపాలెం, జూన్ 8 : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ముస్లింలు టీడీపీకి అత్యధిక ఓట్లు వేసి విజయానికి దోహదపడ్డారని రాష్ట్ర ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.రఫీ అన్నారు. మండలంలోని చందోలు గ్రామంలో గల రైల్వేబోర్డు మాజీ సభ్యులు, టీడీపీ నాయకులు ఎస్ఎం మోసిన్ నియాజి గృహానికి శనివారం ఆయన వచ్చారు. టీడీపీ ఘన విజయం సాధించిన సందర్భంగా షేక్ రఫీ కేక్ కట్ చేసి పార్టీనాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. రఫీని ముస్లింలు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మస్తాన్‌బేగ్, షేక్ దరియా, ముజీబ్, మండల జనసేన అధ్యక్షులు హుస్సేన్‌బేగ్, జహీర్ మహ్మద్, మహ్మద్ ఆరీఫ్, కర్లపాలెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాషా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామముస్లింలు పాల్గొన్నారు.

నరేంద్రవర్మకు సన్మానాలు



నరేంద్రవర్మను సన్మానిస్తున్న సలగల రాజశేఖర్, తానికొండ దయాబాబు తదితరులు

బాపట్ల, జూన్ 8 : బాపట్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన వేగేశన నరేంద్రవర్మకు సన్మాన కార్యక్రమాల పరంపర శనివారం కూడా కొనసాగింది. టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆయనను కలిసి ఘనంగా సత్కరించి సన్మానించారు. ఎన్నికలలో ఘన విజయాన్ని సాధించిన ఆయన మంచి పరిపాలనందించి ప్రజలకు మంచినాయకునిగా నిలవాలని వారు ఆకాంక్షించారు. నరేంద్రవర్మను సన్మానించిన వారిలో అంటరానితన నిర్మూలన పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జి.చార్వాక, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు, వ్యాపారవేత్త సమ్మెట బాబులురెడ్డి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మను అంబేద్కర్ పటంతో సత్కరిస్తున్న అంటరానితన నిర్మూలన పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జి.చార్వాక తదితరులు

రేణుక అంకమ్మతల్లి పూజల్లో ఎమ్మెల్యే నరేంద్రవర్మ

కర్లపాలెం, జూన్ 8 : కర్లపాలెం పంచాయతీలోని ఎం.వి.రాజుపాలెంలో ఉన్న పిట్లవారి ఈలవేల్పు శ్రీరేణుకఅంకమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవాలలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పార్టీశ్రేణులతో కలిసి శ్రీ రేణుక అంకమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పర్యవేక్షకులు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, టీడీపీ నాయకులు పిట్ల వసంతరెడ్డిలు ఎమ్మెల్యే నరేంద్రవర్మను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ పురోహితులు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, గ్రామపెద్దలు, పిట్ల వంశీయులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

బాపట్లరూరల్, జూన్ 8 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బాపట్ల మండలం అప్పికట్ల గ్రామసమీపంలోని యరకాల్వ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బాపట్ల పట్టణం మూర్తినగర్ ఎస్టీ కాలనీకి చెందిన తిరువీధుల అంకమ్మరావు, పవన్‌కుమార్ ద్విచక్రవాహనంపై బాపట్ల నుంచి పొన్నూరు వైపునకు వెళుతుండగా అప్పికట్ల సమీపంలోని యరకాల్వ రోడ్డుమలుపు వద్ద ద్విచక్రవాహనం పైనుంచి పడి పవన్, అంకమ్మరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు క్షతగాత్రులను వైద్యశాలకు తరలించగా మార్గమధ్యలో అంకమ్మరావు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించటం జరిగిందని ఏరియా వైద్యులు చెప్పారు. బాపట్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గోవిందనామ స్మరణతో మారుమోగిన వెంకటేశ్వరస్వామి దేవాలయం

రేపల్లె, జూన్ 8 : గోవిందనామస్మరణతో కలియుగంలో ముక్తిని పొందవచ్చని, భక్తి, జ్ఞాన మార్గాల ద్వారా ఆ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉంటాయని సమరత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ సభ్యులు జంజనం హేమశంకరరావు అన్నారు. మండలంలోని పోటుమెరక, జాలార్తమ్మ కాలనీలో నిర్మాణమైన వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మపరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భక్తి మార్గాల ద్వారా దేవుని అనుగ్రహంతో ఆ కుటుంబాలు సుఖసంతోషాలతో వర్థిల్లుతాయని తెలిపారు. అనంతరం భజన సంకీర్తనలు, గోవిందనామస్మరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెంచయ్య, బి.సుందరరామిరెడ్డి, శ్రీకృష్ణ, కోటయ్య, జీ.కామయ్య, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

అనగాని గెలుపుపై ఆర్టీసీ కార్మికులు మిఠాయిలు పంపిణీ

రేపల్లె, జూన్ 8 : ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించటంతో ఆర్టీసీ గ్యారేజీలోని కార్మికులు శనివారం మిఠాయిలు పంపిణీ చేశారు. అనగాని గెలుపు పట్ల కార్మికులు వాకా వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేసి తోటి కార్మికులకు మిఠాయిలను పంపిణీ చేశారు. డిపోలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అనగాని కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీధర్, బి.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

కట్లమ్మ గుడి ట్రస్ట్ ఛైర్మన్‌గా శ్రీనివాసరావు

వేమూరు, జూన్ 8 : వేమూరులోని గ్రామదేవత కట్లమ్మతల్లి గుడి ట్రస్ట్ ఛైర్మన్‌గా కోగంటి శ్రీనివాసరావు (శ్రీనుబాబు)నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాపట్ల పార్లమెంటరీ స్థాయి తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు పలువురు గ్రామ పెద్దలు శ్రీనివాసరావును ఆలయ ముఖమండపంలో దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.



వేమూరులో కోగంటి శ్రీనివాసరావును సత్కరిస్తున్న విజయ్‌బాబు

పేద మహిళలకు బియ్యం పంపిణీ

కర్లపాలెం, జూన్ 8 : కర్లపాలెంలోని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు, ఫౌండేషన్ సభ్యులు కలిసి ఆదివారం నిరుపేద మహిళకు 10 కిలోల బియ్యాన్ని అందజేశారు. ప్రతి శుక్రవారం పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంతో ఉన్నవారికి ఆర్థిక చేయూతనందిస్తున్నామని పఠాన్ అహ్మద్‌బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బహదూర్‌బాషా, షేక్ గఫూర్, షేక్ మస్తాన్, జైలుద్దీన్, షంషీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీకి రోజులకు రూ.600 చెల్లించాలి

కర్లపాలెం, జూన్ 8 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీలకు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్లపాలెం మండలంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలకు మండలంలో ఎక్కువ రోజులు పనిదినాలు కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని పాతనందాయపాలెం, కొత్తనందాయపాలెం, ఏట్రవారిపాలెం గ్రామాలలో ఆదివారం జరుగుతున్న ఉపాధిహామీ పనులలో పనిచేస్తున్న కూలీల వద్దకు కృష్ణమోహన్ వెళ్ళి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీమేట్ శ్రీనివాసరావు, శివభాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న టి.కృష్ణమోహన్

నల్లమోతువారిపాలెంలో శ్రీపెద్దింటమ్మ ఉత్సవాలు



శ్రీపెద్దింటమ్మ అభరణాల్ని ఊరేగిస్తున్న చిత్రం

కర్లపాలెం, జూన్ 8 : మండలంలోని నల్లమోతువారిపాలెంలో ఉన్న శ్రీపెద్దింటమ్మఅమ్మవారికి 17వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం గుర్రలవారి వంశీయులు ఉత్సవాలు కన్నులపండుగగా నిర్వహించారు. అమ్మవారిని, అభరణాలను నల్లమోతువారిపాలెం పురవీధులలో భారీ మేళతాళాలు, కనకతప్పెట్లు నడుమ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గుర్రాలవారి వంశీయులు, గ్రామంలోని ఆలయ నిర్వాహకులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

అనగానికి అభినందనల వెల్లువ

రేపల్లె, జూన్ 8 : సార్వత్రిక ఎన్నికల్లో రేపల్లె ఎమ్మెల్యేగా అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించటంతో శనివారం అనగాని నివాసంలో అనగాని సోదరుడు శివప్రసాద్‌కు నగరం మండలం టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపి పూలమాలలు వేసి దుశ్శాలువాలతో సన్మానించారు. నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు అనగాని ఇంటికి చేరుకుని సోదరుడు శివప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి భారీ మెజార్టీతో మూడోసారి విజయం చేకూర్చిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. మొక్కు తీర్చుకునేందుకు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తిరుపతి వెళ్ళారని కార్యకర్తలకు, నాయకులకు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపే విధంగా అనగాని కృషి చేస్తారని మీకందరికి అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధరరావు, వైవీఎస్ ప్రసాద్, కారంకి తిరుమలహూడి గుడారంకయ్య, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అనగాని గెలుపుతో ఎమ్మెల్యే సోదరుడు శివప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నగరం మండలం టీడీపీ నాయకులు

మొక్కులు తీర్చుకున్న యడ్లపల్లి వాసులు



మొక్కులు తీర్చుకోవడానికి వెళుతున్న మహిళలు

చుండూరు జూన్ 8 : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాలని యడపల్లి వాసుల మొక్కులు నెరవేరడంతో శనివారం తెనాలి శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు చేశారు. గ్రామంలోని 400 కుటుంబాలకు చెందిన మహిళలు, పార్టీ నాయకులు, యువత, చిన్నారులు వృద్దులతో సహా పార్టీ జెండాలు చేతబట్టి జై చంద్రన్న, జై ఆనందబాబు అంటూ నినాదాలు చేసుకుంటూ కాలినడకన బయలు దేరి దుండిపాలెం, డొంకరోడ్డు, పినపాడు, మారీసుపేట మీదుగా తెనాలి వైకుంఠపురం చేరుకున్నారు. చంద్రబాబుకు, ఆనందబాబుకు వేంకటేశ్వరస్వామి అడుగడుగునా అండగా నిలిచి పాడి పంటలతో పాటు, వివిధ రంగాల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉండే విధంగా ఆశీర్వదించాలని కోరుకున్నట్లు గ్రామ మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మొక్కు చెల్లించుకున్న కూచిపూడి టీడీపీ నాయకులు

అమృతలూరు, జూన్ 8 : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ కార్యకర్తలు శనివారం తమ మొక్కు చెల్లించుకున్నారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, నారా చంద్రబాబు నాయుడు, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబులు గెలుపొందడంతో, తెలుగుదేశం పార్టీ ఎన్ని స్థానాల్లో గెలుపొందితే అన్ని టెంకాయలు స్వామి వారికి చెల్లిస్తామని మొక్కారు. దీంతో తెనాలి వైకుంఠపురంలో 164 కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కు చెల్లించారు. కార్యక్రమంలో యలవర్తి బ్రహ్మానందం, యలమంచిలి జగన్మోహనరావు, మట్లపూడి జయపాల్, మోర్ల వెంకటేశ్వర్లు, రవి, నాగరాజు, అర్జున్, కూచిపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కూటమికి ప్రజలు అనూహ్య విజయాన్ని అందించారు : సాయిబాబా

భట్టిప్రోలు, జూన్ 8 : కూటమికి ప్రజలు అనూహ్యమైన విజయాన్ని అందించారని కూటమి విజయంలో మనం కూడా భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో శనివారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు భారీ మెజార్టీతో గెలవడంలో భట్టిప్రోలుకు సముచిత స్థానం దక్కడం గర్వంగా ఉందన్నారు. టీడీపీ పాలనలో ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తి చేయడం చేతకాక మేరుగ నాగార్జున మరో నియోజకవర్గానికి బదిలీపై వెళ్ళి ఘోర పరాజయం పాలయ్యారన్నారు. టీడీపీ పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి కొనసాగించేందుకు పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకుని పని చేద్దామని ఆయన తెలియజేశారు. వైసీపీ పాలనలో ఉపాధిహామీ పనుల్లో జరిగిన అవినీతిని బయటకు తీసి బాధ్యులపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సహాయ సహకారాలతో భట్టిప్రోలుని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సాయిబాబా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంగం శ్యాంసన్, ఇబ్రహీంబేగ్, డొక్కు శ్రీనివాసరావు, కంభం సుధీర్, యడ్ల జయశీలరావు, కొన్నిపాటి లోకానంద్, జనసేన నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా

పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

రేపల్లె, జూన్ 8 : ఛారిటబుల్ ట్రస్టు ఎంసీఏ ద్వారా పేద ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్న ఎంసీఏ సేవలు అభినందనీయమని ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పరుచూరి శ్రీనాథ్ అన్నారు. ఎంసీఏ హాలులో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ పరుచూరి రామకృష్ణయ్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బీటెక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. పేద విద్యార్థులకు చేయూతను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో నగదు అందించటం జరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు విద్యలో రాణించి ఉద్యోగాలు సంపాదించి వారి కుటుంబాలకు అండగా నిలవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించిన తరువాత తోటి వారికి సహాయపడే విధంగా ముందుకువెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఏ అధ్యక్షుడు కోగంటి రత్నాకరబాబు, సెక్రటరీ పరుచూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాపారావు, జాయింట్ సెక్రటరీ నంబూరి సత్యప్రసాద్, ట్రెజరర్ నల్లూరు రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందిస్తున్న ఎంసీఏ సభ్యులు



పసుపు, గులాబీ రంగు గులాములతో శింగరకొండకు వచ్చిన గొర్రెలు

శింగరకొండలో గొర్రెల ప్రదక్షిణ

» పసుపు, గులాబీ రంగుల గులాములతో ఆకట్టుకున్న మంద

» టీడీపీపై అభిమానం చాటుకున్న కాపరులు

అద్దంకి, జూన్ 8 : శింగరకొండకు పలు గ్రామాల నుంచి కాపరులు గొర్రెల మందను తోలుకొచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. భారీ ఎత్తున టీడీపీ కూటమి విజయం సాధించిన నేపథ్యంలో టీడీపీ సానుభూతి పరులైన కాపరులు శింగరకొండకు పసుపు, గులాబీ రంగు గులాములు చల్లిన గొర్రెల మందను పెద్ద ఎత్తున తీసుకొచ్చి మొక్కులు తీర్చుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

శింగరకొండలో భక్తుల రద్దీ



అద్దంకి, జూన్ 8 : శింగరకొండలో శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పూజలలో పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆకు, అర్చన, వాహన పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో పాటు, టీడీపీ శ్రేణులు శింగరకొండకు రావడంతో రద్దీగా మారింది. ట్రాఫిక్ కూడా నిలిచిపోయింది

కాలినడకన మొక్కులు తీర్చుకున్న శ్రేణులు

శింగరకొండలో టీడీపీ నేతల ప్రత్యేక పూజలు

అద్దంకి, జూన్ 8 : టీడీపీ అధికారంలోకి రావడంతో పార్టీ శ్రేణులు శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం మహిళలు పెద్ద సంఖ్యలో మండపం వద్ద నుంచి కాలినడకన బయలుదేరి శింగరకొండకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్రావారిపాలెం టీడీపీ నేతలు దొప్పలపూడి ప్రసాద్, నర్రా రవీంద్ర, సుబ్బయ్య, బిళ్లపాటి రామాంజనేయులు తదితరుల ఆధ్వర్యంలో శింగరకొండకు వెళ్లి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కుంకుపాడు, పార్వతీపురం నుంచి టీడీపీ శ్రేణులు, మహిళలు కాలినడకన శింగరకొండకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాదయాత్రగా తరలిన వి.కొప్పరపాడువాసులు

బల్లికురవ: టీడీపీ అధికారంలోకి రావడం, గొట్టిపాటి రవికుమార్ మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో మండలంలోని వి.కొప్పెరపాడుకు చెందిన టీడీపీ శ్రేణులు శనివారం శింగరకొండకు కాలినడకన వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. నాయకులు కామినేని శ్యామలరావు, నాగినేని సాంబశివరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, పరిటాల వెంకటరావు, కామినేని నరసింహారావు, ప్రసన్న, ముక్కెన వరదయ్య, నూతి హనుమంతరావుతో పాటు మహిళా నేతలు కామినేని వీరలక్ష్మి, అరుణ మరో 70 మంది మహిళలు వి.కొప్పెరపాడులోని శివాలయం నుంచి బయలుదేరి కాలినడకన శింగరకొండకు చేరుకున్నారు. ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



శింగరకొండలో కొబ్బరికాయలు కొడుతున్న టీడీపీ శ్రేణులు



శింగరకొండకు కాలినడకన వెళ్తున్న వి.కొప్పెరపాడు టీడీపీ శ్రేణులు



బైటమంజులూరు నుంచి శింగరకొండకు కాలినడకన వచ్చిన మహిళలు

గుండల, శింగరకొండకు ..

పంగులూరు : ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు మంత్రి పదవి దక్కాలని కోరుతూ తమ మొక్కు తీర్చుకునేందుకు ముప్పవరం, బైటమంజులూరు గ్రామాలకు చెందిన పలువురు పాదయాత్ర చేపట్టారు. ముప్పవరం గ్రామ ఎస్సీ కాలనీ వాసులు చింతల నాగేశ్వరరావు, పుష్పరాజు, ముత్తయ్య, మరియదాసు తదితరులు గుండలలో మేరీమాత సన్నిధిలో మొక్కు తీర్చుకునేందుకు కాలినడకన పాదయాత్ర చేపట్టగా, బైటమంజులూరు గ్రామ మహిళలు శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి కాలినడకన బయలుదేరారు. శనివారం ఆయా గ్రామాలలోని ప్రధాన కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసిన నేతలు అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. ఈ ప్రారంభకార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, వరపర్ల సుబ్బారావు, గరిమిడి జగన్, బత్తుల వెంకటరావు, హనుమంతరావు, దొప్పలపూడి సుబ్బారావు, కరి సుబ్బారావు, మహిళలు పాల్గొన్నారు.



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించాలి

ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూన్ 8 : నియోజకవర్గ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించటమే లక్ష్యంగా పనిచేస్తూ, మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పోలీస్ అధికారులకు సూచించారు. పార్టీ కార్యాలయంలో శనివారం డీఎస్పీ బేతపూడి ప్రసాద్, వన్‌టౌన్, రూరల్ సీఐలు శేషగిరిరావు, నిమ్మగడ్డ సత్యనారాయణ, వేటపాలెం ఎస్ఐ సురేష్ ఎమ్మెల్యే కొండయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో సమీక్షించారు. నియోజకవర్గంలో నేరనియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పలు అంశాలపై చర్చించారు. అంతకు ముందు వేటపాలెం మండల అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే కొండయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

పవన్‌కు పాలభిషేకం



పవన్ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న అభిమానులు

చీరాల, జూన్ 8 : మండల పరిధిలోని జాండ్రపేట శివాలయం కల్యాణ మండపంలో జనసేన అధినేత, ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్ చిత్రపటానికి టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాలభిషేకం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు శిద్ది బుచ్చేశ్వరరావు, నాశిక వీరభద్రయ్య తదితరులు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నిబద్ధతకు, కార్యదక్షతకు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో బట్ట మోహన్‌రావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మోహనరావు, జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రేణుకాంబ అమ్మవారి వార్షికోత్సవం

యద్దనపూడి, (మార్టూరు) జూన్ 8 : యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామంలో ఆదివారం జంపనివారి కులదైవం శ్రీరేణుకాంబ అమ్మ వారి 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం ప్రత్యేకంగా హోమం, యజ్ఞయాగాలు నిర్వహిస్తారు. ఈ ప్రాంతంలోని జంపని కుటుంబాలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామన్నారు.

ప్రధాని ప్రమాణానికి ఆహ్వానం



హేమంత్

చీరాల, జూన్ 8 : ప్రముఖ న్యాయవాది, బీజేపీ బాపట్ల పార్లమెంట్ నియోజవకర్గ సంయోగ్ బండారుపల్లి హేమంత్ కుమార్‌కు బీజేపీ అధిష్ఠానం నుంచి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ఆహ్వానం అందింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్లనున్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు హేమంత్‌కు అభినందనలు తెలిపారు.

ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అడుగులు

ఎమ్మెల్యే కొండయ్య



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం(చీరాల), జూన్ 8 : ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అడుగులు వేస్తామని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. మండలంలోని దేశాయిపేట పంచాయతీ సిలోన్ కాలనీ నీలకంఠపురంలోని ముత్తు మరియమ్మ గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కాలనీ వాసులు కొండయ్యనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

చినగంజాం, జూన్ 8 : అనుమానంతో భార్యను కిరాతకంగా నరికి హత్య చేసిన భర్తను చినగంజాం పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని మహాలక్ష్మి కాలనీకి చెందిన కత్తి దుర్గను ఆమె భర్త శ్రీను కత్తితో నరికి హత్య చేశాడు. చినగంజాంలో కత్తి శ్రీనును అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న నిందితుడిని విచారిస్తున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసి శ్రీనుని ఆదివారం కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీవేంకటేశ్వరుడిని దర్శించుకున్న మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తిరుమలలోని ఆలయంలో శనివారం బ్రేక్ దర్శనం చేసుకున్నారు.

జాగర్లమూడి మహిళల పాదయాత్ర

» ఏలూరి విజయంతో తీర్చుకున్న మొక్కులు

» అభయాంజనేయునికి పూజలు

పర్చూరు, జూన్ 8 : అరాచక వైసీపీ గద్దెదిగాలని, నవ్యాంధ్ర రూపకర్త చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, అభివృద్ధి ప్రదాత ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించాలన్న కోరికలు తీరడం, కూటమి విజయం సాధించడంతో శుక్రవారం జాగర్లమూడి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ధూళిపల్లి వెంకటస్వామి నేతృత్వంలోని మహిళలు పాదయాత్ర చేపట్టారు. గ్రామం నుంచి పాదయాత్రగా పర్చూరులోని శ్రీ అభయాంజనేయస్వామివారి ఆలయానికి చేరుకొని 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన వైసీపీ చీడ నుంచి విముక్తిని కల్పించాలన్న కోర్కె తీరిన నేపథ్యంలో మొక్కు తీర్చుకున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లా శ్రీనివాసరావు(ఫ్యాక్టరీ), అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, అడ్డగడ్డ రామకృష్ణ (రాముడు), యడ్ల సాంబయ్య, పోట్రు అవినాష్, కక్కెర వెంకటశివ, బుల్లెట్ శ్రీను, ముస్లీం యువనాయకులు షేక్.గౌస్, పటాన్ బాజీ(విశ్లేషకులు), షేక్‌బషీర్, హైటెక్ సుభానీ పాల్గొన్నారు.

ఏలూరిపై అభిమానం చాటుకున్న దివ్యాంగులు

ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజయం సాధించడంపై జాగర్లమూడి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ట్రైసైకిల్‌పై వచ్చి శ్రీ అభయాంజనేయ స్వామికి మొక్కులు తీర్చుకొని అభిమానాన్ని చాటుకున్నారు.

తిమిడితపాడు నుంచి పావులూరుకు

తిమిడితిపాడు : ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజయంపై కారంచేడు మండలం తిమిడితపాడుకు చెందిన టీడీపీ శ్రేణులు గ్రామం నుంచి శుక్రవారం పావులూరు అంజనేయస్వామి దేవస్థానానికి పాదయాత్ర చేపట్టారు. మహిళలు, శ్రేణులు స్వామికి మొక్కులు తీర్చుకున్నారు.



స్వామివారి వద్ద కూటమి శ్రేణులు

అంబరాన్నంటిన విజయోత్సవ ర్యాలీ

టీడీపీ ప్రజా కూటమి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. నాగులపాలెం గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నాగులపాలెం నుంచి పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ ర్యాలీ చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని ప్రజా కూటమి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించి ర్యాలీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నేతలు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఏలూరి గెలుపుపై పూజలు

మార్టూరు : హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించిన ఏలూరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ భగవంతునికి కృతజ్ఞతలు తెలియచేస్తూ శనివారం కార్యకర్తలు దేవాలయాల్లో పూజలు చేస్తున్నారు. మండలంలోని రాజుగారిపాలెంలో నాయకులు, కార్యకర్త లు, మహిళలు ఉదయం కొండపై ఉన్న వీరాంజనేయస్వామి గుడికి వెళ్లి 101 కొబ్బరికాయలను కొట్టి స్వామి వారికి పూజలు చేశారు. ద్రోణాదులలో శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో మహిళలు స్వామి వారి విగ్రహానికి పూలదండలతో, అరటికాయలతో, తమలపాకులతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, అర్చనలు చేశారు.

పూసపాడు నుంచి ..

ఇంకొల్లు : ఏలూరి విజయంపై మండలంలో పూసపాడు టీడీపీ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థులు పావులూరు పొలిమేర వీరాంజనేయ సన్నిధికి శనివారం మహాపాదయాత్ర నిర్వహించారు. కారంచేడు మండలం తిమిర్తిపాడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా తిమిర్తిపాడు నుంచి పావులూరు ఆంజనేయస్వామి గుడి వరకు పాదయాత్ర నిర్వహించారు. రైతులు ట్రాక్టర్లతో ర్యాలీలో పాల్గొన్నారు. అడ్డరోడ్డు, దగ్గుబాడు, ఇంకొల్లు మీదుగా పావులూరు గుడి వరకు పాదయాత్ర చేస్తూ జై చంద్రబాబు, జై ఏలూరి అంటూ నినాదాలు చేశారు. నాగులచెరువుకట్ట వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రలలో రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంకొల్లు నాయకులు హనుమంతరావు, డాక్టర్ శ్యాం, పాలేరు రామకృష్ణ, మార్క్, ఆయోషబుడే, బాబర్, దాసు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యార్లగడ్డ రామకృష్ణ, ఘంటా వెంకటసుబ్బారావు, కరణం రమేష్, సుబ్బారావు, దండా శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సాంబయ్య, జనసేన నాయకులు విజయకుమార్, ప్రవీణ్, చిరంజీవి పాల్గొన్నారు.



ట్రైసైకిల్‌పై వచ్చి మొక్కు చెల్లించుకున్న అభిమాని





పాదయాత్రగా వెళ్తున్న పూసపాడు గ్రామస్థులు... రాజుగారిపాలెం కొండపై వీరాంజనేయ గుడి వద్ద టీడీపీ శ్రేణులు

కూటమి విజయం చరిత్రాత్మకం

చినగంజాం, జూన్ 8 : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సాధించిన ఘన విజయం చరిత్రాత్మకమైనదని తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు పొదవీరయ్య అన్నారు. టీడీపీ కార్యాలయంలో టీడీపీ కూటమి అభ్యర్థులు ఏలూరి సాంబశివరావు, టి.కృష్ణప్రసాద్ భారీ విజయం సాధించిన సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌కలాంఆజాద్ అధ్యక్షతన శనివారం జరిగిన విజయోత్సవ సభలో వారు కేకు కట్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కానున్న నేపథ్యంలో శ్రేణులు చినగంజాం, సోపిరాల గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి, ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు శిఖరం కోటయ్య, జనసేన మండల అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు యార్లగడ్డ లక్ష్మి, చెరుకూరి రాఘవయ్య, రాయని అత్మారావు, టి.జయరావు, బత్తుల శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, గంటా చెన్నయ్య, వడ్లమూడి సత్యనారాయణ, ఏసునారాయణ, షేక్ హుస్సైన్‌బాషా పాల్గొన్నారు.



చినగంజాంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి నాయకులు

రామోజీరావుకు టీడీపీ నేతల సంతాపం

గొట్టిపాటి నివాళి

అద్దంకి, జూన్ 8 : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు పార్థివదేహానికి శనివారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సినీ, పత్రికారంగంలో చెరగని ముద్ర : ఏలూరి

పర్చూరు : ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీ రావు మృతి పట్ల పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. సినీ, పత్రికా రంగంలో రామోజీరావు చెరగని ముద్ర వేశారన్నారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలుగు వారి సత్తాను యావత్ ప్రపంచానికి చాటిన రామోజీరావు చిరస్మరణీయులని ఏలూరి కొనియాడారు. జనహితమే తన అభిమతంగా కృషి చేశారన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూమితిని వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఇంకొల్లు టీడీపీ కార్యా లయంలో రామోజీరావు మృతికి శ్రేణులు సం తాపం తెలిపాయి.

కారంచేడు : బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రజా పక్షపాతి అలుపెరగని అక్షర యోధుడు పద్మ విభూషన్ చెరుకూరి రామోజీరావుకు కారంచేడు టీడీపీ నాయకులు శనివారం ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ప్రాణాలు, సుబ్బారావు, చాగంటి కోటేశ్వరరావు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మార్టూరులో..

మార్టూరు : రామోజీరావు మృతి పత్రికా ప్రపంచానికే తీరనిలోటు అని టీడీపీ మండల నాయకులు అన్నారు. రామోజీరావు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాటి నాగేశ్వరరావు, శ్రీను, శివనాగేశ్వరరావు, ఆంజనేయులు, సకల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, భుజంగరావు జంపని సాంబశివరావు పాల్గొన్నారు. యద్దనపూడి మండలం పూనూరు, గన్నవరం గ్రామాలలో రామోజీ మృతిపట్ల నాయకులు సంతాపం తెలిపారు. గన్నవరంలో చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. రంగయ్యచౌదరి, సతీష్‌కుమార్, సోమేపల్లిబాబు, నరసింహారావు, ప్రత్తిపాటి రామకృష్ణ, అబ్బిరెడ్డి, పున్నారావు, కాజావలి పాల్గొన్నారు.

చీరాల : రామోజీరావు అస్తమయం తీరని లోటని మాజీ ఎంపీ చిమటా సాంబు అన్నారు. ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.



రామోజీరా భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న గొట్టిపాటి



భవానీ సెంటర్‌లో అడ్డదిడ్డంగా ప్రయాణిస్తున్న వాహనాలు

అద్దంకిలో ట్రాఫిక్ కష్టాలు

» క్రమబద్ధీకరించేందుకు లేని కానిస్టేబుళ్లు

» నామ్‌రోడ్డుపైకి వస్తున్న భారీ కంటైనర్‌లు, ట్రాలీలు

» అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

» రాకపోకలకు అంతరాయం

అద్దంకి, జూన్ 8 : అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు మరింత పెరిగాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యం అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా పట్టణంలోని భవానీ సెంటర్‌లో వాహనచోదకులు అడ్డదిడ్డంగా ప్రయాణిస్తుండడంతో తరచూ వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో నామ్ రోడ్డుపై ప్రయాణించే వాహనాలతో పాటు ఇతర మార్గాలలో వెళ్లే వాహనాలు కూడా నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. నామ్‌రోడ్డు అద్దంకి పట్టణంలోని భవానీ సెంటర్‌లో మలుపు ఉండడం, అదే ప్రాంతం నుంచి ఒక వైపు జాతీయ రహదారి వైపు వెళ్లే రేణింగవరం రోడ్డు, మరో వైపు దర్శి రోడ్డు, ఇంకో వైపు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే రోడ్డు ఉండడంతో ఐదు వైపుల నుంచి వచ్చే వాహనాలు కలిసి పోతున్నాయి. నామ్‌రోడ్డులో ఒక్కో సందర్భంలో భారీ కంటైనర్‌లు, ట్రాలీలు ప్రయాణిస్తుండడంతో పాటు ఇతర మార్గాల నుంచి కూడా అడ్డదిడ్డంగా వచ్చే వాహనాలు రోడ్డు పైకి వస్తుండడంతో ఒక్కసారిగా ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోతుంది. ఐదు రోడ్లు కూడలి అయినప్పటికీ కనీసం ట్రాఫిక్ ఐ లాండ్ లేకపోవడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ కానిస్టేబుళ్లను కేటాయించకపోవడంతో వాహనచోదకులు ఇష్టానుసారంగా ప్రయాణిస్తున్నారు. దీనికితోడు రోడ్డు మార్జిన్‌లలో ఉన్న ఆక్రమణలు కూడా తోడు కావడంతో మరింత కష్టంగా మారిందన్న విమర్శలు వస్తున్నాయి. నిత్యం ట్రాఫిక్ కష్టాలు కళ్ల ముందు కనిపిస్తున్నా పోలీస్ అధికారులు సిబ్బంది సమస్య సాకుగా ట్రాఫిక్ గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అదే సమయంలో కలవకూరు క్రాస్ రోడ్డు, పోతురాజుగండి, ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండ్, అంబేడ్కర్ బొమ్మ సెంటర్, రామ్‌నగర్ తదితర ప్రాంతాలలో కూడా వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణిస్తుండడంతో తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. పలు సందర్భాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో వాహనచోదకులు, పాదచారులు క్షతగాత్రులుకాగా, కొందరు మృత్యువాత పడుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి కూడలి, రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లను కేటాయించి అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

పేద విద్యార్థి ల్యాప్‌టాప్ బహూకరణ



విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను అందిస్తున్న దాతలు

ఇంకొల్లు, జూన్ 8 : పూసపాడు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొమ్మాలపాటి శ్రీనివాసరావు అదే గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థి మద్దుకూరి సాయికిరణ్‌కు ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. పెద్దిసాంబశివరావు, మోపర్తి సాంబశివరావు, కొమ్మాలపాటి శ్రీనివాసరావు, జాస్తి చంద్రశేఖర్, మద్దినేని సుధాకర్, సహదేవ్ సహకారం అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోడావుల బలరాం, సుభాష్, ఘంటా బాబు, యార్లగడ్డ రామకృష్ణ, కరణం రమేష్, పూర్ణ, సహదేవరావు పాల్గొన్నారు.

సీతాదేవి సేవలు మరవలేం

మాజీ ఎమ్మెల్యే బలరాం

చీరాల, జూన్ 8 : ముదినేపల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు శాసన సభ్యురాలిగా, విద్యామంత్రిగా పదవులు అలంకరించిన యర్నేని సీతాదేవి అందించిన ప్రజలకు అందించిన సేవలు మరవలేమని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. సీతాదేవి ఇటీవల మృతి చెందగా, గుడివాడ నియోజకవర్గం కొండూరు గ్రామంలో శనివారం ఆమె దశదిన ఖర్మకు బలరాం హాజరయ్యారు. పలువురు ప్రముఖులు ముందుగా సీతాదేవి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.



సీతాదేవి సంతాపసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కరణం